క్లుప్తంగా

నేడు ఎమ్మెల్యే రాక

నాగారం : తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నేడు నాగారం మండల కేంద్రంలోని 132కేవీ సబ్‌స్టేషన్‌లో నిర్వహించి తుంగతుర్తి నియోజకవర్గ స్థాయి తెలంగాణ విద్యుత్ విజయోత్సవ వేడుకలకు స్థానిక ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ హాజరవుతారని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులుతో మాట్లాడుతూ విద్యుత్ విజయోత్సవ వేడుకలకు బీఆర్ఎస్ నాయకుల, కార్యకర్తలు, రైతులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

దశాబ్ది ఉత్సవాలతో ప్రజల సొమ్ము దుర్వినియోగం

అర్వపల్లి : రాజకీయ లబ్ధికోసం సీఎం కేసీఆర్ దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజల సొమ్ము దుర్వినియోగం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు దరూరి యోగానందచారి విమర్శించారు. ఆదివారం కొమ్మాలలో విలేకరులతో మాట్లాడుతూ వడగళ్లు, అకాల వర్షాలతో రైతులు తీవ్రంగా నష్టపోతే ఇంతవరకు పరిహారం చెల్లించకపోగా కనీసం అన్నదాతలను పరామర్శించకపోవడం శోచనీయమన్నారు. రైతులు ఎన్నో ఇబ్బందులు పడుతుండగా వాటిని పరిష్కరించకుండా రైతు దినోత్సవాలు జరపడం ఎందుకని ప్రశ్నించారు. ప్రభుత్వ అక్రమాలపై ప్రశ్నించేవారిపై అక్రమ కేసులు మోపడం తగదన్నారు. ప్రజలకిచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని, రుణమాఫీని అమలు చేసి డబుల్‌బెడ్‌రూం ఇళ్లను పేదలకు పంచాక ఉత్సవాలను నిర్వహించాలని కోరారు.

రేషన్ డీలర్ల నిరసన

అర్వపల్లి : తమ సమస్యల సాధనకై రేషన్ డీలర్లు తలపెట్టిన రాష్ట్రవ్యాప్త సమ్మెలో భాగంగా ఆదివారం రేషన్ డీలర్లు అర్వపల్లిలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేషన్ డీలర్లకు కనీస వేతనాలు ఇవ్వాలని, కమీషన్లు పెంచాలని కోరారు. తమ సమస్యలను పరిష్కరించే వరకు సమ్మెను విరమించేది లేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆసంఘం మండల అధ్యక్షురాలు దండ అరుణభద్రారెడ్డి, గౌరవ అధ్యక్షుడు మామిడి శ్రీనివాస్, బందెల భరత్, జనార్ధన్, మల్లయ్య, ఉమాదేవి, పరమేష్, శ్రీలత, అంజమ్మ, రవీందర్, చంద్రకళ, శ్రీనివాస్, నిర్మళ, అశోక్, వెంకటేశ్వర్లు, సుభద్ర పాల్గొన్నారు.

ప్రజాగర్జనను విజయవంతం చేయాలి

నూతనకల్ : కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఈ నెల 11న నిర్వహించే సీపీఐ ప్రజాగర్జనను విజయవంతం చేయాలని ఆ సంఘం మండల కార్యదర్శి తొట్ల ప్రభాకర్‌గౌడ్ కోరారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకర్లతో మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యాయని ఆయన ఆరోపించారు. ప్రజాగర్జనకు మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని గ్రామాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు మద్దెల రాంమూర్తి, యానాల వెంకట్‌రెడ్డి, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



కోదూరులో ప్రచారం చేస్తున్న ఉపాధ్యాయులు

అర్వపల్లి : ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని కోదూరు ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాచకొండ ప్రభాకర్ అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ఆదివారం గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. తమ పాఠశాలలో పిల్లలను చేర్పించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ దశరథ, ఉపాధ్యాయులు అశోక్, సాయిలు, రాము, మురళికృష్ణ గ్రామస్తులు పాల్గొన్నారు.

డీసీసీ అధ్యక్షుడు చెవిటి వెంకన్నకు సన్మానం



చెవిటి వెంకన్నను సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

అర్వపల్లి : డీసీసీ అధ్యక్షుడిగా రెండోసారి ఎన్నికై ఆదివారం జాజిరెడ్డిగూడెంనకు వెళ్లిన చెవిటి వెంకన్నయాదవ్‌ను కాంగ్రెస్ నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు నర్సయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు రాజేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నసీర్‌గౌడ్, కొమిరెల్లి, రవీందర్, శ్రీనివాస్, ఎం.నాగరాజు, ఎన్.నరేష్, అమీనుద్దీన్, రాంబాబు, యాదయ్య, మధు, ప్రవీన్, నసీర్, విక్రం తదితరులు పాల్గొన్నారు.

హరితహారానికి సిద్ధంగా మొక్కలు

- తొమ్మిదో విడతలో 1.80 లక్షల మొక్కలు పెంపకం
- వర్షాలు పడగానే పంపిణీ
- ఎండల దృష్ట్యా సంరక్షణ పనులు





అర్వపల్లి నర్సరీలో ఏపుగా ఎదుగుతున్న వివిధ రకాల మొక్కలు

అర్వపల్లి : రాబోయే తెలంగాణకు హరితహారం కార్యక్రమానికి నర్సరీల్లో మొక్కలు సిద్ధమవుతున్నాయి. తొమ్మిదో వవిడత తెలంగాణకు హరిత హారం కార్యక్రమంలో వననర్సరీల నందు మొక్కలను విరివిగా పెంచుతున్నారు. ఈ విడత హరిత హారంలో జాజిరెడ్డిగూడెం మండలంలో 17 వనన ర్సరీల లో 1.80 లక్షల మొక్కలను పెంచుతున్నారు. అయితే ఇటీవల పడిన వడగళ్ల, అకాల వర్షాలకు మండలంలోని నర్సరీల్లో సుమారు 30 వేల మొక్కల వరకు ధ్వసం అయ్యాయి. అయితే వీటి స్థానంలో మళ్లీ విత్తనాలు నాటారు.

ఏపుగా ఎదుగుతున్న మొక్కలు

జాజిరెడ్డిగూడెం మండలంలో 17 వననర్సరీల నందు మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకం ద్వారా సుమారు 1.80 లక్షల మొక్కలను పెంచుతున్నారు. వీటిలో కొన్ని ఇటీవల ధ్వంసం కాగా మిగిలిన మొక్కలు ఏపుగా ఎదుగుతున్నాయి. ఈ నర్సరీలలో పలు రకాల మొక్కలు అందుబాటులో ఉండేలా చూస్తున్నారు. జామ, సపోట, సీతాఫలం, ఖర్జూర, నిమ్మ, మామిడి, తులసి, రావి, వేప, కానుగ, గులాబీతో పాటు నీడనిచ్చే మొక్కలను హరితహార సమయానికి అందేలా చర్యలు చేపడుతున్నారు. వనసేవకులు నీళ్లు కొడుతూ సంరక్షిస్తున్నారు.

జాగ్రత్తలు తీసుకుంటున్నాం



గ్రామ వననర్సరీలో పెంచుతున్న మొక్కలకు నిత్యం సంరక్షణ పనులు చేపడుతున్నాం. ఈ మొక్కలు ఎండిపోకుండా నీడ పందిరిని ఏర్పాటు చేసి తగు జాగ్రత్తలు తీసుకుంటున్నాం. రోజుకు రెండు సార్లు మొక్కలకు నీళ్లు పోయిస్తున్నాం.

\- పీరమ్మ, సర్పంచ్, రామన్నగూడెం

నిత్యం నర్సరీల సందర్శన



వన నర్సరీల్లో పెంచుతున్న హరితహారం మొక్కలు ఎండిపోకుండా నిత్యం నర్సరీలను సందర్శిస్తూ సంరక్షణ పనులు చేయించేలా చర్యలు తీసుకుంటున్నాం. తొమ్మిదో విడతలో మండలంలోని 17 నర్సరీల్లో 1.80 లక్షల మొక్కలను పెంచుతున్నాం.

\- సీహెచ్. ఉపేందర్, ఏపీఓ ఉపాధిహామీ పథకం

రావి నారాయణ రెడ్డి ఆశయ సాధనకు కృషి చేయాలి



రావి నారాయణరెడ్డి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

దురాజ్‌పల్లి (సూర్యాపేట) : తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, ప్రజల మనిషి రావి నారాయణరెడ్డి ఆశయ సాధన కోసం కృషి చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం రావి నారాయణరెడ్డి 115 వ జయంతి సందర్భంగా ఆ పార్టీ జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రావి నారాయణరెడ్డి జీవితం త్యాగాలమయం అని, భూస్వామ్య కుటుంబంలో పుట్టినప్పటికీ ఆనాటి రాజరిక వ్యవస్థ నిర్బంధాలకు వ్యతిరేకంగా పేదల పక్షాన నిలబడి, పోరాడి జైలు జీవితం గడిచి తెలంగాణకే వేగుచుక్కలాగా నిలిచిన వ్యక్తి అని అన్నారు. 1952లో లోక్‌సభ సభ్యుడిగా నెహ్రూకంటే అత్యధిక మెజార్టీతో ఓట్లు సాధించి దేశం దృష్టిని ఆకర్షించిన వ్యక్తి అని, తనకున్న వందల ఎకరాల భూమిని పేదలకు పంచిన మహావ్యక్తి అని, వారి జీవితం మనందరికీ ఆదర్శమన్నారు. ఆయన ఆశయాలు ముందుకు తీసుకుపోతూ, సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు నెరవేరే దాకా ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు అనంతుల మల్లీశ్వరి, ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు దంతాల రాంబాబు, పార్టీ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు గోపగాని రవి కుమార్, బూరా సైదులు, బీపీ నరేష్ రెడ్డి, అయితగాని కామేష్, కప్పల రాము, ఎడెల్లి శ్రీకాంత్, తాళ్ల సైదులు, గడ్డం నాగరాజు, చిట్యాల సాయి పాల్గొన్నారు.

ఊర చెరువు ఆక్రమణను అడ్డుకున్న అధికారులు



చెరువులో మట్టి పోస్తున్న ట్రాక్టర్

ఆత్మకూర్-ఎస్(సూర్యాపేట) : చెరువు శిఖంలో భూములు ఉన్న వారు కొందరు చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో మట్టి పోస్తుండగా సమాచారం అందుకున్న అధికారులు అడ్డుకున్నారు. మండల పరిధిలోని గట్టికల్లు ఊర చెరువులో కొందరు రైతులు ఆదివారం మట్టిపోస్తుండగా సమాచారం అందుకున్న ఐబీ అధికారులు పనులను అడ్డుకున్నారు. ఇప్పటికే రెండు ఎకరాలు పైగా మట్టి పోసి చెరువు భూమిని ఆక్రమించారని స్థానికులు ఆరోపిస్తున్నారు. మండల వ్యాప్తంగా పలు చెరువులు ఆక్రమణలకు గురవుతున్నాయని, అధికారులు చర్యలు తీసుకొని ఆక్రమణలకు గురికాకుండా చూడాలని రైతులు కోరుతున్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ పుష్ప మాట్లాడుతూ ఊర చెరువులో మట్టి పోసి చెరువు భూమిని ఆక్రమిస్తున్నట్లు సిబ్బంది ద్వారా సమాచారం అందుకున్నామని, ఎవరైనా చెరువులు ఆక్రమిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే ఐబీ ఏఈ రామారావు మాట్లాడుతూ చెరువు ఎఫ్‌టీఎల్‌హద్దు దిమ్మెలను కూడా వదలకుండా మట్టి పోసి ఆక్రమిస్తున్నారని, వారిపై వారు ఉపయోగించిన వాహనాలపై చట్టపరంగా చర్యలు కోసం పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

వేసవి తరగతులు నిర్వహించడం అభినందనీయం



మాట్లాడుతున్న నాగెల్లి అరుణ్‌కుమార్

మద్దిరాల : జిల్లాలోనే విద్యార్థులకు వేసవి తరగతులను నిర్వహించిన ఏకైక గ్రామం రెడ్డిగూడెం అని, విద్యార్థులకు వేసవి తరగతులను నిర్వహించడం అభినందనీయమని విద్యావేత్త కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు నాగెల్లి అరుణ్‌కుమార్ అన్నారు. ఆదివారం సర్పంచ్ బర్పటి ఉపేందర్, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు దగ్గుల మల్లయ్యల సహకారంతో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, బిస్కెట్లు అందించి మాట్లాడారు. గ్రామంలో గ్రామ పెద్దలు గ్రంథాలయ కమిటీ జిల్లా డైరెక్టర్ దుగ్యాల రవీందర్‌రావు, ఉప సర్పంచ్ ఉపేంద్ర, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు ఎండీ మల్సూరలీ, ఉపాధ్యాయులు బీమరాజు, వెంకటమల్లు సహకారంతో వేసవి తరగతులను నిర్వహించారని వారిందరికీ ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు అన్ని సౌకర్యాలతో కూడిన ప్రభుత్వ పాఠశాలలోని చేరి ఉన్నత విద్యలను అందుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతు బంధు సమితి అధ్యక్షులు తాందారి ప్రతాప్, దుగ్యాల గోపి, బూర్గుల బిక్షం, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గానగంధర్వుడు ఎస్పీ బాలు



నివాళులర్పిస్తున్న రమేష్, తదితరులు

భానుపురి (సూర్యాపేట) : గాన గంధర్వుడు ఎస్పీ బాలసుబ్రమణ్యం 78వ జయంతిని గాన సరస్వతి సాంస్కృతిక కళావేదిక ఆధ్వర్యంలో ఆదివారం సూర్యాపేటలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ బాలు చిత్రపటానికి కళాకారుడు సామాజికవేత్త గుండా రమేష్ పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. 16భాషల్లో ఐదు దశాబ్దాల పాటు 50 వేల పైగా పాటలు పాడారని గుర్తు చేశారు. కార్యక్రమంలో హరికృష్ణ, గెల్లి అంజన ప్రసాద్, యుగంధర్, మధు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీ సుదర్శన హోమం



సుదర్శన హోమం నిర్వహిస్తున్న వేద పండితులు

చివ్వెంల(సూర్యాపేట) : మండల పరిధిలోని ఉండ్రుగొండ గ్రామ శివారులోని గిరిదుర్గంలో వెలిసిన శ్రీ లక్ష్మీ నర్సింహస్వామి ఆలయంలో ఆదివారం సుదర్శణ హోమం వేద పండితులు శ్రీమాన్ కిరణ్ చార్యులు, శ్రీమాన్ క్రిష్ణామాచార్యులు మంత్రోచ్చరణతో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చకిలం క్రిష్ణ కుమార్, బంద కవి క్రిష్ణమోహన్, కట్టికోల మధుసూదన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

టీటీడీ ఆధ్వర్యంలో సత్యనారాయణ స్వామి వ్రతాలు



సామూహిక వ్రతాలు చేస్తున్న దంపతులు

అర్వపల్లి : తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో హిందూ ధర్మ ప్రచార పరిషత్ వారు ఆదివారం జ్యేష్ఠ శుద్ధపౌర్ణమి సందర్భంగా తిమ్మాపురంలోని సూర్యనారయణస్వామి క్షేత్రం వెనుక ఉన్న కార్యసిద్ధి వీర హనుమాన్ దేవాలయంలో సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు వ్రతాలు చేశారు. వ్రతాల అనంతరం ప్రసాద పంపిణీ చేశారు. కాగా వ్రతాలను సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన అర్చకుడు శివరామశర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూర్యక్షేత్ర వ్యవస్థాపకుడు కాకులారపు జనార్ధన్‌రెడ్డి, గుండా శ్రీనివాసులు, దేవరశెట్టి వెంకటేశ్వర్లు, గుండా యాదగిరి, గుండా శేఖర్, భక్తులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

అలరించిన వీరబ్రహ్మేంద్రస్వామి నాటక ప్రదర్శన



నాటకాన్ని ప్రదర్శిస్తున్న కళాకారులు

గరిడేపల్లి : మండలంలోని గానుగుబండ గ్రామంలో శ్రీ శ్రీనివాస నాట్య కళామండలి వారు శనివారం రాత్రి నుంచి ఆదివారం తెల్లవారుజాము వరకు శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి నాటకాన్ని సినీ సెట్టింగ్‌లతో ప్రదర్శించారు. బ్రహ్మంగారిగా, సిద్దయ్యగా నంది అవార్డు గ్రహీతలు గోధుమల మల్లయ్యచారి, గోధుమల ఈశ్వరాచారి నటించి ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నారు. వారిద్దరూ తండ్రీ, కొడుకులు కావడం విశేషం. నాటకాన్ని వీక్షించేందుకు మండలంతో పాటు హుజూర్‌నగర్, మఠంపల్లి మండలాల నుంచి ఆయా గ్రామాల ప్రజలు భారీగా తరలివచ్చారు. ఈ నాటకానికి వ్యాఖ్యాతగా జిల్లా రంగస్థల కళాకారులు కంబాల శ్రీనివాస్, దర్శకత్వం గోధుమల మల్లయ్యాచారి, సంగీతం రంగా రావు, నారదుడిగా ఎస్‌కె నబిసాహెబ్, జయమ్మ నటించారు.

పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించాలి

హుజూర్‌నగర్ : పర్యావరణ పరిరక్షణపై రైతులకు అవగాహన కల్పించాలని సామాజిక, ఆర్టీఏ కార్యకర్త మన్సూర్‌అలీ అన్నారు. ఆదివారం పట్టణంలోని మగ్దూం నగర్‌లో వరిపొలాల్లో కొయ్యలకు నిప్పపెట్టడంతో రోడ్డు వెంట కాలిన మొక్కలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజాప్రతినిధులు, అధికారులు చొరవ తీసుకుని పర్యావరణ పరిరక్షణపై రైతులకు, కౌలు రైతులకు అవగాహన కల్పించాలని కోరారు.

అందుబాటులో జీలుగ విత్తనాలు

గరిడేపల్లి : మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో నేటి నుంచి రైతులకు సబ్సిడీపై జీలుగ విత్తనాలను అందుబాటులో ఉంచనున్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. విత్తనాలు కావాల్సిన రైతులు పట్టాదారు పాస్‌పుస్తకం, ఆధార్‌కార్డు తీసుకొని వచ్చి జీలుగ విత్తనాలను తీసుకోవాలన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

గరిడేపల్లి : మండలంలోని గడ్డిపల్లి మోడల్‌స్కూల్‌లో 6వ తరగతి నుంచి 12వ తరగతి వరకు ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ ఐతరాజు సుధాకర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అడ్మిషన్ల కోసం ఒక సెట్ ఒరిజనల్ సర్టిఫికెట్లు, ఒక సెట్ జీరాక్స్‌లతో వచ్చి కళాశాలలో అందజేయాలన్నారు. అదే విధంగా 9వ తరగతి నుంచి 12వ తరగతి వరకు గణితం బోధించేందుకు అర్హులైన అభ్యర్థులకు జూన్ 7, 8తేదీల్లో డెమో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎమ్మెస్సీ మ్యాథ్స్, బీఈడీ చేసిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు 96180 66984, 96666 65733ను సంప్రదించాలన్నారు.

సోమమ్మకు బీఆర్ఎస్ నాయకుల నివాళి



అంతిమయాత్రలో పాడె మోస్తున్న జెడ్పీటీసీ జీడి భిక్షం

సూర్యాపేట రూరల్ : మండల పరిధిలోని రామారం గ్రామ మాజీ ఎంపీటీసీ, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ముక్కాముల పద్మసుమన్ నాయనమ్మ ముక్కాముల సోమమ్మ మృతి చెందింది. ఆదివారం ఆమె మృతదేహాన్ని ఎంపీపీ బీరవోలు రవీందర్ రెడ్డి, జెడ్పీటీసీ జీడి భిక్షంలు సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సోమమ్మ అంతిమయాత్రలో జెడ్పీటీసీ జీడి భిక్షం పాడే మోశారు. ఈ అంతిమయాత్రలో సర్పంచ్ బొల్లం సుమతినాగరాజు, బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యోఉలు వెంకన్న, వెంకటయ్య, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

కొమురయ్యకు..

మద్దిరాల : మండల పరిధిలోనిలోని గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన వల్లపు కొమురయ్య ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ వారం రోజుల క్రితం మృతి చెందడంతో గ్రామానికి చెందిన ఏపీజే అబ్దుల్ కలాం ఆజాద్ యూత్ సభ్యులు ఆదివారం కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మృతుడి కుటుంబానికి క్వింటా బియ్యాని అందజేశారు. ఈ కా ర్యక్రమంలో యూత్ అధ్యక్షుడు పూసపెల్లి మహేందర్, ఉపాధ్యక్షుడు తడకమళ్ల శశికుమార్, సభ్యులు చెవిటి సురేష్, వెంపటి శ్రీను, తీగల ఉపేందర్, మూరారి శ్రీకాంత్, వల్లపు శంకర్, వెంకటరమణ, సునీల్, నిమ్మల వెంకన్న, జొగం నరేష్, రాపోలు ఉమేష్, పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుడు జానయ్యకు..

అర్వపల్లి : మండల పరిధిలోని కుంచమర్తి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు మహంకాళి జానయ్య ఆదివారం అకాల మృతి చెందడంతో ఆయన మృతదేహానికి ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్ పూలమాల వేసి నివాళులర్పించారు. నివాళులర్పించినవారిలో గ్రామశాఖ అధ్యక్షుడు దుబ్బాక ఎల్లంరాజు, ఏడుకొండలు, జాని, వీరసోములు, భాగ్యమ్మ, సురేందర్ ఉన్నారు.

సైబర్ క్రైమ్ శకటానికి తృతీయ స్థానం



మంత్రి చేతుల మీదుగా నగదు రివార్డును అందుకుంటున్న మునగాల సీఐ వీరరాఘవులు

మునగాల : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జిల్లా కేంద్రంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సురక్ష దినోత్సవం కార్యక్రమంలో మునగాల సర్కిల్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శకటాలలో మునగాల సర్కిల్ ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్‌కు సంబంధించిన ఏర్పాటు చేసిన శకటానికి జిల్లా స్థాయిలో తృతీయస్థానం సాధించినట్లు మునగాల సర్కిల్ సీఐ పి.వీ రాఘవులు తెలిపారు. సైబర్‌క్రైమ్‌కు సంబంధించి ఎస్పీ రాజేంద్రప్రసాద్, మంత్రి జగదీష్‌రెడ్డి చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో మునగాల సర్కిల్ పరిధిలోని మునగాల, నడిగూడెం, మోతె పోలీస్‌స్టేషన్ల ఎస్ఐలు పి.లోకేష్, ఏడుకొండలు, మహేష్, సిబ్బంది పాల్గొన్నారు.

దరఖాస్తు గడువును పొడిగించాలి

కోదాడరూరల్ : మండల పరిధిలోని గుడిబండలో సర్వే నంబర్ 429లో గల ప్రభుత్వ భూమిలో అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తు గడువు తేదీని పొడిగించాలని పీఏసీఎస్ డైరెక్టర్ ఓరుగంటి శ్రీనివాసరెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. అర్హులైన వారు ఈనెల 1నుంచి 3వతేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని గ్రామపంచాయతీ కార్యాలయంలో రెవెన్యూ అధికారులు ప్రచురించారని, ఈ విషయం చాలా మందికి తెలియదని తెలిపారు. దీంతో అనేక మంది అర్హులు దరఖాస్తు చేసుకోలేకపోయారని తెలిపారు. రెండు రోజులు గడువు పెంచితే అర్హులకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు.

ఘనంగా సురక్షా దినోత్సవం



సురక్షా ర్యాలీని జెండాఊపి ప్రారంభిస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి






ర్యాలీలో వివిధ వేషధారణలో నృత్యాలతో వెళ్తున్న కళాకారులు



ర్యాలీలో అభివాదం చేస్తున్న మంత్రి



ర్యాలీలో నృత్యాలు చేస్తున్న మహిళలు

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



మద్దిరాల : ముకుందాపురం ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు



నూతనకల్ : పూర్వ విద్యార్థులతో ఆనాటి ఉపాధ్యాయులు

మద్దిరాల : మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో2004-2005 సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఆనందంగా గడిపారు. వారికి చదువు నేర్పిన గురువులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రప్రకాష్, సురేందర్‌రెడ్డి, నర్సయ్య, నర్సింహానాయక్, లింగయ్య, ప్రసాద్, అశోక్, పూర్వ విద్యార్థులు అశోక్, సుధాకర్, ఉపేందర్, శంకర్, మహేష్, లింగయ్య, క్రిష్ణా, వెంకన్న, ఉప్పలయ్య, రమేష్ ,లెనిన్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : మండల పరిధిలోని తాళ్లసింగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో 1998-99 విద్యా సంవత్సరంలో పదో తరగతి విద్యనభ్యసించిన విద్యార్థులు సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ పాఠశాలలో విద్యనభ్యసించిన రోజుల్లోని జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు. ఒకరికొకరు ఆప్యాయంగా పలకరించుకొని యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యాబుద్ధులు నేర్పిన గురువులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.